క్లుప్తంగా

వట్టెం వెంకన్నను దర్శించుకున్న నాగం, మర్రి



బిజినేపల్లి: మండలంలోని వట్టెం వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారికి ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి, నాగం జనార్దన్‌రెడ్డిలు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు వారికి గజమాల వేసి సన్మానించారు.

నేడు వినియోగదారుల దినోత్సవం

నాగర్‌కర్నూల్‌రూరల్: పట్టణంలోని విద్యుత్ భవనం వద్ద శుక్రవారం విద్యుత్ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు డివిజనల్ ఇంజనీయర్ ఎం శ్రీధర్‌శెట్టి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. అదేవిదంగా ఎలాంటి విద్యుత్ సమస్యలు ఉన్నా వినతిపత్రాలు స్వీకరిస్తామని వివరించారు.

ముమ్మరంగా బీజేపీ ఇంటింటి ప్రచారం

మన్ననూర్: బీజేపీ జిల్లా కార్యదర్శి నాగరాజు ఆధ్వర్యంలో స్థానికంగా ఉన్న పలు కాలనీల్లో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో శేఖర్, శ్రీనివాసులు, గోలిరాజు, రమేష్, చంద్రమౌళి, ప్రసాద్, బాలకృష్ణ, శ్రీను, శాంతి కుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

సాక్షి, నెట్‌వర్క్: లింగాల మండలంలోని చెన్నంపల్లి సర్పంచ్ రవీందర్‌నాయక్‌తో పాటు, పలువురు వార్డు సభ్యులు గ్రామంలో అచ్చంపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ సమక్షంలో చేరారు. అదేవిధంగా వెల్దండ మండలంలోని గాన్‌గట్టుతండా సర్పంచ్ పత్యనాయక్‌తో పాటు మరో 60 మంది బీఆర్‌ఎస్ నాయకులు వెల్దండ మండల కేంద్రంలో కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో చేరారు. శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, యువజన శ్రీనివాస్‌రాథోడ్, మోతిలాల్ నాయక్, పర్వత్‌రెడ్డి, సంజీవ్‌కుమార్, రాజశేఖర్, హరికిషన్ పాల్గొన్నారు.

మలేరియా నివారణ మందుల పంపిణీ

లింగాల: మండలంలోని ఎర్రపెంటలో మలేరియా సబ్ యూనిట్ అధికారి అశోక్ ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం చెంచులకు మలేరియా నివారణ మందులను పంపిణీ చేశారు. వ్యాధి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ కార్యాలయం ప్రారంభం

కల్వకుర్తిరూరల్: మండలంలోని తర్నికల్‌లో గురువారం బీఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని మండల అధ్యక్షుడు విజయ్‌గౌడ్, వైస్ ఎంపీపీ గోవర్ధన్‌లు ప్రారంభించారు. కార్యక్రమంలో రుక్నుద్దీన్, బాలయ్య, శ్రీనివాస్‌యాదవ్, మాణిక్యరావు, సురేష్‌గౌడ్, శ్రీనివాసులు, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో ఈ నెల 5న నిర్వహించనున్న విశ్వకర్మ మహాజన సభను విజయవంతం చేయాలని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం జిల్లా అధ్యక్షుడు పాండుచారి, కార్యదర్శి కొండాజు రవీంద్రాచారిలు గురువారం ఒక ప్రకటనలో కోరారు. స్వర్ణకార, ఉద్యోగ, అర్చక పురోహిత, కార్పెంటర్ , ఉద్యోగ మహిళా సంఘాలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

హాస్టల్ విద్యార్థులకు బెడ్స్ పంపిణీ



కొల్లాపూర్: పట్టణంలోని ఎస్సీ(ఏ) ప్రభుత్వ బాలుర వసతిగృహ విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన బెడ్లను గురువారం హాస్టల్ వార్డెన్ పసుల సత్యనారాయణ యాదవ్ అందజేశారు. కార్యక్రమంలో హాస్టల్ వర్కర్లు నారమ్మ, గుంతమ్మ, నవీన్‌కుమార్, హాస్టల్ కమిటీ చైర్మన్లు శివరాం, రాజశేఖర్, వరప్రసాద్ తదితరులున్నారు.

ఘనంగా ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షుడి జన్మదినం

మన్ననూర్: రాష్ట్ర ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షుడు బల్మూర్ వెంకట్ జన్మదిన వేడుకలను స్థానిక అంబేడ్కర్ కూడలిలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఎన్‌ఎస్‌యూఐ నాయకుడు నల్లవెల్లి యశ్వంత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. విద్యార్థులు సంతోష్, అన్వేష్, శివ, కాంగ్రెస్ నాయకులు రఘునాథం, బాలయ్య, దేవేందర్, రంజిత్, బాబు, పవన్ పాల్గొన్నారు.

వేళకు రాని బస్సులు

• విద్యార్థులకు తప్పనితిప్పలు



బస్సులు రాకపోవడంతో ధర్నా చేస్తున్న విద్యార్థులు (ఫైల్)



బస్సు కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులు

కోడేరు: మండలంలోని ఆయా గ్రామాలకు వెళ్లే ఆర్టీసీ బస్సులు సమయ పాలన పాటించకపోవడంతో ప్రయాణికులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండలంలోని నాగులపల్లి, ముత్తిరెడ్డిపల్లి, నర్సాయిపల్లి, కొండ్రావుపల్లి, ఎత్తం , జనుంపల్లి, తీగలపల్లి, బావాయిపల్లి తదితర గ్రామాల ప్రజలు వివిధ పనుల కోసం మండల కేంద్రానికి వస్తుంటారు. ఆర్టీసీ బస్సులు సమయ పాలన పాటించకపోవడంతో ప్రైవేట్ వాహన డ్రైవర్లు అధిక చార్జీలు వసూలు చేస్తూ అందినకాడికి దండుకుంటున్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటున్నారు. చేసేదేమీ లేక ఆయా గ్రామాల ప్రజలు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించక తప్పడం లేదు.

పట్టించుకోని అధికారులు

ప్రైవేట్ వాహన డ్రైవర్లు రోడ్డు నియమ నిబంధనలు తుంగలో తొక్కుతున్న రవాణా శాఖ, పోలీసు అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో ప్రైవేట్ వాహనదారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఆటోలు, జీపులలో ప్రమాదకరంగా ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది. ఆర్టీసీ అధికారులు బస్సుల రాకపోకల సమయ పాలన పాటించకపోవడం వల్ల తప్పని సరి పరిస్థితుల్లో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తూ ప్రయాణం కొనసాగిస్తున్నామని పలువురు ప్రయాణికులు వాపోయారు.

డిపో ఏర్పాటు అయినా లాభం లేదు

కొల్లాపూర్ ఆర్టీసీ డిపో ఏర్పడితే తమకు రవాణా సౌకర్యం మెరుగు పడుతుందని ఆశించిన మండల ప్రజలు నిరాశ ఎదురైంది. డిపో లేక ముందు నాగర్‌కర్నూల్ డిపో నుంచి ప్రతి అరగంటకు ఒక బస్సు నడిపేవారు. కొల్లాపూర్ డిపో ఏర్పడిన తర్వాత కూడా అధికారులు ప్రయాణికులకు అనుగుణంగా బస్సులు నడపకపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి సమయ పాలన ప్రకారం బస్సులు నడపాలని నిబంధనలు పాటించని ప్రైవేట్ వాహనాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



ఆటోలో వెళ్తున్న విద్యార్థులు

బస్సుల కోసం ఎదురుచూడలేక..



బస్సులు ఎప్పుడు వస్తాయో ఎప్పుడు వెళ్తాయో తెలియని పరిస్థితి ఉంది. బస్సుల కోసం ఎదురుచూసి చివరకి విసిగి ఆటోలు, జీపుల్లో వెళ్తున్నాం. ప్రైవేట్ వాహన డ్రైవర్లు ఇష్టం వచ్చినట్లు నడిపి ప్రమాదాలకు గురి చేస్తున్నారు.

– మశయ్య, కోడేరు

సమయ పాలన ప్రకారం నడుపుతున్నాం..

కొల్లాపూర్ డిపో నుంచి కోడేరు వయా నాగర్‌కర్నూల్ రెండు బస్సులు నడుపుతున్నాం. విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ఒక బస్సు అదనంగా కేటాయించాం. విద్యార్థులకు సెలవు ఉంటే ఆ బస్సును రద్దు చేస్తాం. సమయ పాలన ప్రకారం బస్సును నడిపేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

– బాల సరస్వతి, ఇన్‌చార్జ్ డిపో మేనేజర్, కొల్లాపూర్

కేసీఆర్‌ను విమర్శించే అర్హత జూపల్లికి లేదు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

కొల్లాపూర్: సీఎం కేసీఆర్‌ను విమర్శించే అర్హత మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావుకు లేదని కొల్లాపూర్ ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఎస్‌ఎం గార్డెన్‌లో ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. తెలంగాణ ప్రగతి ప్రదాత సీఎం కేసీఆర్‌ను పాలమూరు ప్రజాభేరి సభలో జూపల్లి కృష్ణారావు విమర్శించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎంపీ జోగినపల్లి సంతోష్‌కుమార్‌ను అన్నిరకాలుగా రాజకీయ అవసరాల కోసం వినియోగించుకొని ఇప్పుడు ఆయనపై అసత్య ఆరోపణ చేయడం సిగ్గుచేటన్నారు. నీతిమాలిన రాజకీయాలు చేయడం జూపల్లికే దక్కుతుందని విమర్శించారు. కొల్లాపూర్‌ను రెవెన్యూ డివిజన్ కాకుండా అడ్డుకున్న చరిత్ర ఎవరిదో ప్రజలకు తెలుసన్నారు. సమావేశంలో రంగినేని అభిలాష్‌రావు, చంద్రశేఖరాచారి, రుక్మద్దీన్, బండల వెంకటస్వామి, పాడేండ్ల సత్యం, పసుపుల కృష్ణ, సాకలి నర్సింహ్మ, బండి శ్రీను, ఎల్లగౌడ్, రవి, రమేష్‌యాదవ్ ఉన్నారు.

ఎన్నికల పరిశీలకుడికి ఘన స్వాగతం



రామ్ చౌదరికి స్వాగతం పలుకుతున్న తహసీల్దార్ రమేష్

కొల్లాపూర్ రూరల్: మండలంలోని సోమశిల గ్రామానికి జిల్లా ఎన్నికల ఖర్చుల అబ్జర్వర్ బేరారమ్ చౌదరి గురువారం చేరుకున్నారు. దీంతో తహసీల్దార్ శ్రీకాంత్, అచ్చంపేట డిప్యూటీ తహసీల్దార్ రమేష్ నాయక్‌లు ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న నాలుగు నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్న శాసనసభ ఎన్నికల అభ్యర్థుల ఖర్చులను అబ్జర్వర్ పరిశీలిస్తారన్నారు. ఎన్నికలు పూర్తి అయ్యేవరకు సోమశిలలోని టూరిజం అతిథి గృహంలో ఉంటారన్నారు. రోజువారీగా అభ్యర్థులు తమ ఖర్చుల వివరాలను ఎన్నికల అధికారులకు సమర్పించాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే అండగా ఉంటా



కరపత్రాలు పంపిణీ చేస్తున్న కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి

తెలకపల్లి: ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే అండగా ఉంటానని నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కార్వంగ, తాళ్లపల్లి గ్రామాల్లో ప్రజా చైతన్యయాత్ర గడపగడపకు కాంగ్రెస్‌లో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం పలువురు బీఆర్‌ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. సింగిల్‌విండో వైస్ చైర్మన్ మామిళ్లపల్లి యాదయ్య, గుగ్గిళ్లప్రకాష్, ననిరజంన్, గోపస్ జంగయ్య, అమరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాడూరు: అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంగా కాంగ్రెస్ నాయకులు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. గురువారం మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు జెడ్పీటీసీ రోహిణి మండలంలోని చర్లిటిక్యాలలో ప్రచారం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థిని ఆదరించాలని ఓటర్లను అభ్యర్థించారు.

ఉప్పునుంతల: మండలంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వంశీకృష్ణకు మద్దతుగా మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని పెనిమిళ్ల తదితర గ్రామాల్లో ఆరు గ్యారంటీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అమ్రాబాద్ జెడ్పీటీసీ సీబీఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ అనురాధ సమక్షంలో అయ్యవారిపల్లిలో బీఆర్‌ఎస్ కార్యకర్తలు, తిప్పాపూర్ గ్రామ ఉప సర్పంచ్ లింగస్వామితోపాటు వార్డు సభ్యుడు లింగయ్య కొంతమంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అనంతప్రతాప్‌రెడ్డి, నాయకులు కట్టా అనంతరెడ్డి, తిప్పర్తి నర్సింహారెడ్డి, యాదిరెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, తిర్పతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చారకొండ: మండలం చంద్రాయన్‌పల్లి, గోకారం, జేపల్లి గ్రామాల్లో గురువారం బీఆర్‌ఎస్ నాయకులు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ఆర్థికసాయం అందజేత

బిజినేపల్లి: తిమ్మాజీపేట మండల కేంద్రానికి చెందిన బాలకిషన్ అనారోగ్యంతో మృతిచెందాడు. గురువారం నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి సూచన మేరకు బాలకిషన్ అంత్యక్రియల కోసం ఆ పార్టీ నాయకులు బాధిత కుటుంబసభ్యులను ఆర్థికసాయం అందజేశారు. నాయకులు శ్రీనివాస్ బహదూర్, ఎండీ ఉస్మాన్, దానం బాలరాజు అన్నారు.

బీజేపీ కార్యకర్త కుటుంబసభ్యులకు..



వెల్దండ: మండలంలోని చెదురుపల్లి గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త ఎట్టి అంజయ్య గతేడాది మృతిచెందాడు. ఈ క్రమంలో గురువారం కల్వకుర్తి బీజేపీ కన్వీనర్ శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి మృతుడి కుమార్తె ప్రణీత పేరున స్థానిక పోస్టాఫీసులో రూ.50వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. ప్రతి ఏడాది ప్రణీత చదువులకు రూ.10వేల ఆర్థికసాయం అందజేస్తామన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు విజేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస చారి, జిల్లా అధికార ప్రతినిధి గుద్దటి రామస్వామి, నాయకులు జంగయ్యయాదవ్, పాండు, పెద్దయ్య, గెల్వయ్య తదితరులు ఉన్నారు.

మహిళపై కేసు నమోదు

వెల్దండ: మండలంలోని పోతేపల్లిలో సారా స్థావరాలపై పోలీసులు గురువారం దాడులు నిర్వహించారు. సారా విక్రయిస్తున్న పెంటమ్మ కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ శ్రీనివాస్ పేర్కొన్నారు.

మద్యం పట్టివేత కేసు నమోదు

తెలకపల్లి: మండలంలోని పెద్దపల్లి గ్రామంలో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడిలో గ్రామానికి చెందిన మహమూద్ అక్రమంగా 7.2 లీటర్ల మద్యాన్ని విక్రయిస్తుండగా గుర్తించారు. మద్యాన్ని స్వాధీనం చేసుకొని మహమూద్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ వసీరాం తెలిపారు.

బైక్‌ను ఢీకొన్న డీసీఎం

వెల్దండ: మండల కేంద్రం సమీపంలోని హైదరాబాదు–శ్రీశైలం జాతీయ రహదారిపై గురువారం డీసీఎం వాహనం కల్వకుర్తి నుంచి హైదరాబాద్ వెళ్తోంది. అదేవసమయంలో మండల కేంద్రానికి చెందిన జయన్న బైక్‌ను వెనకనుంచి డీసీఎం ఢీకొన్నది. ఈ ఘటనలో జయన్నకు కాళ్లు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడిని చికిత్స నిమిత్తం ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

బీఆర్‌ఎస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి



వెల్దండ మండలం చొక్కన్నపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

వెల్దండ: బీఆర్‌ఎస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని చొక్కన్నపల్లిలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. మూడోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్త చేశారు. అనంతరం హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రాములమ్మ, మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, ఉపసర్పంచ్ నిరంజన్, మార్కెట్ డైరెక్టర్ వెంకటయ్యముదిరాజ్, నాయకులు నిరంజన్, దేవేందర్, యాదగిరి, ప్రసాద్, ఆనంద్, కృపానందం, ప్రభాకర్, బాల్‌రాజు, రాము తదితరులు ఉన్నారు.

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని పద్మశ్రీనగర్ కాలనీకి చెందిన 100 మంది కాంగ్రెస్, బీజేపీలకు చెందిన యువకులు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మెన్ ఎడ్మసత్యం, కౌన్సిలర్ సూర్యప్రకాష్‌రావు, పెద్దయ్యయాదవ్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్, బీజేపీ హామీలు నమ్మొద్దు



చారకొండలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

చారకొండ: కాంగ్రెస్, బీజేపీ హామీలు నమ్మొద్దని అచ్చంపేట బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు అన్నారు. గురువారం మండలంలోని సిర్సనగండ్ల సీతారామచంద్రాస్వామి దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం బీఆర్‌ఎస్ యూత్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ యువకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ రనౌట్, బీజేపీ డకౌట్ కావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో చారకొండ సర్పంచ్ విజేందర్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ గుర్వయ్య గౌడ్, కోఆప్షన్ సభ్యులు సలీం, మండల అధ్యక్షుడు రవీందర్, నాయకులు యాదయ్య గౌడ్, అంకిల్ల రామస్వామి, యాతం శ్రీను, నరేందర్ రెడ్డి, రమేష్ తదితరులు ఉన్నారు.

లింగాల: ఎవరెన్ని కుయుక్తులు చేసినా ఓటర్ల ఆశీర్వాదంతో మూడో సారి అసెంబ్లీలో అడుగు పెట్టడం ఖాయమని అచ్చపేట బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ధీమా వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారాన్ని ఆయన ప్రారంభించారు. మండలంలోని కొత్తకుంటపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో చేరారు. బీకేటీ తిర్పతయ్య, సుధీర్‌గౌడ్, రానోజీ, మాకం తిర్పతయ్య, అల్లె శ్రీనివాసులు, కోనేటి తిర్పతయ్య, హన్మంతునాయక్ తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం



ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డినారాయణరెడ్డి

కల్వకుర్తిరూరల్: హామీల అమలులో ప్రభుత్వం విఫలం అయ్యిందని కల్వకుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ అభ్యర్థి కసిరెడ్డినారాయణరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని వేపూరు, బెక్కెర గ్రామాలలో ఆయన ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల నుంచి 100 మంది బీఆర్‌ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేశారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ దశాబ్దకాలంగా పాలకులు మాయా మాటలతో కాలక్షేపం చేశారని ఆరోపించారు. అనంతరం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాజీసింగ్ మాట్లాడుతూ ప్రజల కష్టాలు, కన్నీళ్లు పోవాలంటె కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్‌కుమార్ రెడ్డి, సర్పంచ్ భూపతిరెడ్డి, రాజేష్‌రెడ్డి, శ్యాంసుందర్, శివ, పవన్‌కుమార్‌రెడ్డి, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి తదితరులతోపాటు పెద్ద సంఖ్యంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వాహన తనిఖీలు



తాడూరులో వాహనాన్ని తనిఖీ చేస్తున్న అధికారులు



పెంట్లవెల్లి మండలం జటప్రోల్ వద్ద

తాడూరు: అసెంబ్లీ ఎన్నికలు పురస్కరించుకొని మండల కేంద్రంలో పోలీసులు వాహనాల తనిఖీని ముమ్మరం చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చెక్ పాయింట్‌ను గురువారం అధికారి శ్రీనివాస్ సందర్శించి మాట్లాడారు. మొత్తం మూడు బృందాల సభ్యులు 24 గంటలు తనిఖీలు నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు ఎలాంటి డబ్బు పట్టుబడలేదన్నారు. తనిఖీ చేసిన వాహనాల వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.

పెంట్లవెల్లి: మండలంలోని జటప్రోల్‌లో అంతర్ జిల్లా సరిహద్దు ప్రాంతంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టును ఎస్‌ఐ సురేష్ వాహనాల తనిఖీ చేపట్టారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ తెలిపారు.

ఒక్కసారి అవకాశం ఇవ్వండి



మాట్లాడుతున్న ఎల్లేని సుధాకర్‌రావు

కోడేరు: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వాలని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎల్లేని సుధాకర్‌రావు కోరారు. మండలంలోని ముత్తిరెడ్డిపల్లి, నాగులపల్లి తండా, నాగులపల్లి గ్రామాల్లో ఆయన బీజేపీ పరివర్తన యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ యువతను మద్యానికి బానిసలుగా చేసిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పుల్లయ్య, బాలపీరు, రఘు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

చిత్తశుద్ధితో పనిచేస్తేనే సత్ఫలితాలు

వీపనగండ్ల: ఉద్యోగులు వివిధ శాఖల అధికారులు చిత్తశుద్ధితో పనిచేసినప్పుడే మంచి ఫలితాలు వస్తాయని మండల అభివృద్ధి అధికారి కతలప్ప అన్నారు. గురువారం కొర్లకుంట, బొల్లారం గ్రామాల్లో పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, నర్సరీలను ఆయన పరిశీలించారు. గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఆయన తాగునీరు, మరుగుదొడ్డి, విద్యుత్ వంటి సౌకర్యాలను పరిశీలించి సంబంధిత అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. శాంతియుతంగా ఎన్నికల్లో పాల్గొనాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిబంధనలకు అనుగుణంగా అంగన్‌వాడీ కేంద్రాలను నడపాలని ఆయన టీచర్లను ఆదేశించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రామకృష్ణ, రాము, అంగన్వాడీ టీచర్ ప్రసన్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభను జయప్రదం చేద్దాం

వీపనగండ్ల: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఈ నెల 11న హైదరాబాద్ పట్టణంలో విశ్వరూప మహాసభను నిర్వహిస్తున్నామని ఎంఆర్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు అన్నారు. ఎనో సం.లుగా అలుపెరగని పోరాటాలు చేస్తున్న మందకృష్ణమాదిగ నాయకత్వాన్ని బలపరిచేందుకు జిల్లాలోని మాదిగ కులస్థులు ఇట్టి మహాసభలో పాల్గొని జయప్రదం చెయ్యాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు

సాక్షి, నెట్‌వర్క్: పాన్‌గల్ మండలంలోని చింతకుంట, పెద్దకొత్తపల్లి మండలంలోని మరికల్, నారాయణపల్లి, చిన్నకొత్తపల్లి, బాచారం, కొల్లాపూర్ మండలంలోని మొలచింతలపల్లి, పట్టణంలోని 5,6,8,13 వార్డులకు చెందిన పలువురు నాయకులు గురువారం ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో చేరారు. అదేవిధంగా పెంట్లవెల్లి మండల కేంద్రంతో పాటు, మంచాలకట్ట గ్రామానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ గూటికి చేరారు. పెద్దకొత్తపల్లి వెనచర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. భూంరెడ్డిరాంభూపాల్ రెడ్డి, మంచాలకట్ట సర్పంచ్ విజయ్‌కుమార్, శేషంద్రప్రసాద్, గోవురాజు, నాగరాజు పాల్గొన్నారు.

బీజేపీలోకి..

కొల్లాపూర్: పాన్‌గల్ మండలం శాఖాపూర్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు గురువారం పట్టణంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు సమక్షంలో చేరారు. శేఖర్‌గౌడ్, శ్రీనివాస్‌యాదవ్, సాయికృష్ణగౌడ్, సత్యనారాయణగౌడ్, కాశీపురం మహేష్ ఉన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

కోడేరు: విద్యుదాఘాతంతో గేదె మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన మల్లేష్‌కు సంబంధించిన గేదె ఓ వ్యవసాయ పొలంలో మేసుకుంటూ ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలింది. దీంతో గేదె అక్కడికక్కడే మృతి చెందింది. గేదె విలువ దాదాపు రూ.60వేలు ఉంటుందని బాధితుడు పేర్కొన్నాడు.



దోమలపెంటలో ప్రచారం చేస్తున్న గువ్వల అమల



గుంపన్‌పల్లిలో ప్రచారం చేస్తున్న డాక్టర్ చిక్కుడు అనురాధ



ఇప్పలపల్లిలో ప్రచారం చేస్తున్న కూచుకుళ్ల సరిత

జోరందుకున్న సతుల ప్రచారం

అచ్చంపేట బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజ్, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సతీమణులు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దోమల పెంట, అమ్రాబాద్ మండలం వటువర్లపల్లిలో గువ్వల అమల, వంశీకృష్ణ సతీమణి డాక్టర్ అనురాధ గుంపన్‌పల్లిలో ప్రచారం నిర్వహిస్తూ ఆకట్టుకున్నారు. తిమ్మాజీపేట మండలంలోని ఇప్పలపల్లిలో నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రాజేష్‌రెడ్డికి మద్దతుగా కూచుకుళ్ల సరిత గడప గడపకు గ్యారంటీ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు మంజుల, తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి, నెట్‌వర్క్